మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 84 | 18 బుధవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# శెభాష్.. అయిలయ్య !

## విప్ బీర్లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**



మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. శెభాష్ అంటూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి. ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ప్రత్యేకంగా అభినందించారు. హైద రాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం ఆయన సీఎంను కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరిన విషయం తెలిసిందే.ఉత్కంఠభరిత వాతావరణంలో జనగామ మున్సిపాలిటీ కూడా ' హస్త ' గతమైంది.ఇక్కడ విప్ బీర్ల ఆయిలయ్య ప్రచారం నిర్వహించిన వార్డుల్లో కాంగ్రెస్ గెలుపొందింది.చైర్ పర్సన్ కడకంచి బాలమణి ఎన్నికలో ఆయన కీలక భూమిక పోషించారు.ఇలా సమన్వయంతో ముందుకు సాగితే రానున్న జడ్పీ ఎన్నికల్లో కూడా అద్భుత ఫలితాలు వస్తాయంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు తెలిసింది.మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విప్ అయిలయ్య విజ్ఞప్తి చేయగా,సీఎం సానుకూలంగా స్పందించారు.

# ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్

- లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 5 లక్షల మందికి ఉద్యోగాలు - ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణ- 'బయో ఏషియా 2026' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**



ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్' గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026- 2030)' రూపొందించామని మంగళవారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన 'బయో ఏషియా 2026' సదస్సు ఆయన వివరించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**



హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 నేషనలిస్ట్ వాయిస్**

వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొ స్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.




## జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా

# పెట్టుబడులు

- గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్
- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు.హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

## ఐఎ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

**ముంబై,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**



భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం

## ఎంపిల పెన్షన్లు రద్దుకు పార్లమెంట్ ఆమోదం

**కొలంబో,ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**

శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎంపీల పెన్షన్లను పూర్తిగా రద్దు చేసింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో మంగళవారం ఆమోదం పొందింది. 225 మంది సభ్యులు కలిగిన సభలో 154 మంది ఈ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. కేవలం ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. శ్రీలంకలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన పార్లమెంట్ సభ్యులకు ప్రస్తుతం పెన్షన్ అందుతోంది. కొత్త చట్టం ఆమోదం పొందడంతో ఇప్పటికే అందుకుంటున్న వారితో పాటు, కొత్తగా అర్హత సాధించిన వారికీ పెన్షన్లు నిలిచిపోనున్నాయి. ఇప్పటికే మాజీ అధ్యక్షులకు ఇచ్చే ప్రయోజనాలను దిసనాయకే ప్రభుత్వం నిలిపివేసింది. ఇంటి అద్దె, అలవెన్సులు, పెన్షన్లు, రవాణా సౌకర్యాలను గతేడాది సెప్టెంబర్‌లో రద్దు చేసింది. పర్యాటకంపై ఆధారపడిన దేశమైన శ్రీలంకకు కరోనా, ఉగ్రవాద దాడుల కారణంగా విదేశీయుల రాక తగ్గింది. నాటి పాలకుల ఆర్థిక నిర్వహణ లోపం కారణంగా పరిస్థితి మరింత తీవ్రమైంది. 2022లో దివాళా తీసింది. దీంతో నాటి పాలకులపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

# అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు ఆర్టీఐ

## - సమాచారం ఇప్పించడమే అంతిమ లక్ష్యం - 8 నెలల్లో 9వేల అప్పీళ్ల పరిష్కారం

## - 13 శాఖల్లో జీరో పెండింగ్ - రాష్ట్ర సమాచార కమిషనర్లు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

అధికారుల్లో జవాబుదారి తనం పెంచేందుకు ఆర్టిఐ చట్టం దోహదం చేస్తుందని, దరఖాస్తుదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర సమాచార కమిషనర్లు పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, భోరెడ్డి అయోధ్య రెడ్డి, మోసినా పర్వీన్, దేశాల భోపాల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 మే 14న రాష్ట్ర సమాచార కమిషనర్లుగా తాము బాధ్యత తీసుకునే నాటికి 17 వేలా 808 రెండవ అప్పీళ్లు రాష్ట్ర కమిషన్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. 8 నెలల్లో ఇప్పటివరకు 15 జిల్లాలలో పర్యటించి అక్కడే వాదనలు విన్నామని తెలిపారు. ఇలా సుమారు 9 వేల అప్పీళ్లను పరిష్కరించామని అన్నారు. ఇంత త్వరగా అప్పీళ్లను పరిష్కరించడం దేశంలోనే మొదటిసారిగా పేర్కొన్నారు. 13 శాఖల్లో కేసుల సంఖ్య జీరోకి తెచ్చామని తెలిపారు. సగటున నెలకు 643 కేసులు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మిగిలిన జిల్లాల్లో పర్యటించి పెండింగ్ కేసులన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. అర్జీదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని తెలిపారు.

**పి.ఐ.ఓలు, అప్పిలేట్ అధికారులకు అవగాహన కార్యక్రమం**

ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం ప్రజల ప్రయోజనం కోసమేనని రాష్ట్ర సమాచార కమిషనర్లు తెలిపారు. ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులతో సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం జరిగింది. దరఖాస్తులు, ఫిర్యాదులు, పరిష్కారం, పెండింగ్ దరఖాస్తులు, పరిష్కారం కోసం తీసుకునే చర్యలపై పిఐఓలతో కమిషనర్లు చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ, కోరిన సమాచారం ఇవ్వడం, అప్పిళ్లు, పరిష్కారం వంటివి నిరంతర యజ్ఞం లాంటివని అన్నారు. దరఖాస్తుదారు కోరిన సమాచారం ఇవ్వడం ప్రభుత్వ అధికారుల తప్పనిసరి బాధ్యతని పేర్కొన్నారు. దరఖాస్తు దారుడు సమాచారం కోరినప్పుడు తప్పనిసరిగా జవాబు ఇవ్వాలని తెలిపారు. సెక్షన్ 20 ప్రకారం దరఖాస్తుదారునికి ఎటువంటి ప్రత్యుత్తరమూ ఇవ్వకపోతే సంబంధిత అధికారికి రోజుకు 250 రూపాయల అపరాధ రుసుము, క్రమశిక్షణ చర్యలు వంటివి




తీసుకోబడతాయని తెలిపారు. దరఖాసుదారుడు కమిషన్ కు ఫిర్యాదు చేసిన సందర్భంలో అధికారులు తప్పనిసరిగా కమిషన్ ముందు హాజరు కావాలని, అధికారులు వారికి బదులుగా క్లర్కులను, ఇతర సిబ్బందిని పంపరాదని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, సంస్థలో ఆర్టిఐ కోసం ఒక ప్రత్యేక రోజు కేటాయించి ఆరో జు దరఖాస్తులన్నిటిని పరిష్కరించేలా చూసుకోవాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో ఆ కార్యాలయానికి సంబంధించిన ఫోర్ 4(1)ఎ సమాచారం ఎప్పుడూ డిస్ప్లే చేయాలని తెలిపారు ఆ సంస్థ లేదా కార్యాలయానికి వెబ్సైట్ ఉంటే వెబ్సైట్లోనూ 4(1)ఎ సమాచారం పొందుపరచాలని, ఈ సమాచారం తప్పనిసరి అని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు, అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

# చిట్యాల లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ జాతిపీత కేసిఆర్ 72వ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, కస్తూర్బా పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ మండల్ ప్రెసిడెంట్ ధోటం నవీన్,వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు అడ్డుపెట్టి నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపితమహుడు అని అన్నారు కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి అన్ని వర్గాల వారికి మంచి పరిపాలన అందించాడని అన్నారు ఇలాంటి జాతి పితామహుడు ఇకముందు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిట్ట సురేష్ నాయకులు, మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, అర్ సీ పూర్ సర్పంచ్ గాజె అశోక్, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, మురహరి తిరుపతి, జెట్టి కుమార్, కొడారి రవి, శ్రీను, కిరణ్ రాజేందర్, సాదా మల్లయ్య, నోముల నాగరాజ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి,వీరారెడ్డి, జీబు, శ్రీను, రాజు, క్యాతం రమేష్, పార్లపెల్లి భద్రయ్య, చందు, దుర్గాప్రసాద్, నేపాలి రాజేష్, పుట్టపాక నరసింహ, గుర్రం సుశ్రుతు, తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి - కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్

**చిట్యాల ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి లో అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు అదే విధంగా ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు దరఖాస్తులు ఫిబ్రవరి 28 తో ముగియ నున్నందున చిట్యాల మండల విద్యార్థిని విద్యార్థులు అదేవిధంగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు పూర్తి వివరాల కోసం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9885666783 ని సంప్రదించగలరు అని తెలిపారు.

# శంషాబాద్ లో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**కోణమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యం లో జిల్లా కార్యాలయం లో కేక్ కట్ చేసి, వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన కార్తీక్ రెడ్డి**

**శంషాబాద్. ఫిబ్రవరి 17.నేషనలిస్ట్ వాయిస్.**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను శంషాబాద్ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొనమోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పలువురికి ట్రై సైకిలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల ఎందుకు నిదర్శనం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిన అభ్యర్థులను కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడి చైర్మన్ స్థానాలను దక్కించుకున్నారని తీవ్రంగా విమర్శించారు. అనేకచోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ బిజెపి కుమ్మక్కై తమ అసలు రంగును బయట పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. కోనమోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన శ్రీనివాస్ ను అభినందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు:.కోణమొల్ల శ్రీనివాస్..మంచర్ల శ్రీనివాస్ ,. బూర్కుంట సతీష్ . దేవరంపల్లి బుచ్చి రెడ్డి,.రాజేందర్,.మోహన్ రావు, .జయసింహ . ప్రదీప్ రెడ్డి. దీప మల్లేష్ .పరందాములు ,.ఆశోక్,.హన్మంతు . మురళి గౌడ్.. సాగర్ . విజయ్, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సైకిళ్ళ పంపిణీ: కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగ వికలాంగులైన శైలేష్.రాజు గౌడ్. యాదగిరి కి ట్రై సైకిల్లు కార్తీక్ రెడ్డి కొనమోల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.





# శభాష్ జిఎంఆర్

**ఎమ్మెల్యే జిఎంఆర్ ను అభినందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..**

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి**

**పటాన్ చెరు/నేషనలిస్ట్ వాయిస్:**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారిని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ కు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.



# గ్రామంలో ప్రజా ప్రతినిధుల తో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి - సూపర్వైజర్ జయప్రద

**చిట్యాల ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

నైన్ పాక గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి టీచర్స్ మరియు ఆయాలకు తగు సూచనలు సూపర్వైజర్ జయప్రద చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా నూతనంగా ఎంపికైన ప్రజాప్రతినిధులతో ఆరోగ్య లక్ష్మి కమిటీలను ఎంపిక చేసి బలోపేతం చేయాలని అంగన్వాడీ కేంద్రాలలో జరుగు ప్రతి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను పిలవాలని అప్పుడే మనం చేస్తున్న కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళ్తాయని ప్రజలందరూ ఉపయోగించుకొనెలా గ్రామ సభలో తెలియపరుస్తారని ముఖ్యంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ 11 మంది సభ్యులలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ సెంటర్కు ఒకరి చొప్పున చైర్మన్ గా ఉంటూ టీచర్ కన్వీనర్ గా ఉంటు, మిగతా తొమ్మిది మంది మెంబర్స్ గా ఉంటూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా అవగాహన కల్పించాలని అన్నారు, గర్భవతులు బాలింతలు కేంద్రంలోనే భోజనం చేయుటకు, అంగన్వాడీ కేంద్రాలకు సరి అయిన సదుపాయాలు కల్పించుటలో పోషకహర పంపిణీ లో పిల్లలు తల్లులు ఫేస్ క్యాప్చర్ల లో, ఆధార్ తీయించుటలో, ఆడపిల్లల మీద జరుగుతున్న అత్యాచారాలు అక్రమ రవాణా, దత్తత, బాల్యవివాహాలు ఆపుటలో 11 మంది సభ్యులు సహాయ సహకారాలు అందియాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు. సుభద్ర, కరుణ, సుజాత టీచర్స్ హాజరైనారు



# మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట

## రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్






**పటాన్ చెరు /నేషనలిస్ట్ వాయిస్ :**

రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశీర్ఖానాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన అమ్రిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన రంజాన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు లియాకత్ అలీ, యూనుస్, అక్రమ్, షాబొద్దీన్, మునీర్, అతీక్, పృథ్వి, ఖాదర్, ఉమర్, అమేర్, కరీం, సాదిక్, భాస్కర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్లు విడుదల చేయాలి...

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

### - ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీలోస్కాలర్షిప్లు విడుదల చేయాలని విద్యార్థులతో సంతకాల సేకరణ







అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 9000 కోట్ల పైగా స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని,ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద విద్యార్థులతో సంతకాల సేకరణ చెయ్యడం జరిగింది. విద్యార్థులకు మద్దతుగా ప్రొఫెసర్లు కూడా స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని మద్దతుగా సంతకాలు చేశారు. ఏబీవీపీ తెలంగాణ ఆల్ స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ బి శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విద్యార్థులను పట్టించుకోకుండా, యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తుందన్నారు.పేరుకే ప్రభుత్వ యూనివర్సిటీలు తప్ప,విద్యార్థులకు స్కాలర్షిప్లు రాక, కోర్సులకు ఇబ్బంది అవుతోందని సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థుల స్కాలర్షిప్లు ప్రభుత్వ బిక్ష కాదు అవి విద్యార్థుల హక్కుని,అవి తక్షణమే విడుదల చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే కాలయాపన చేస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో,అన్ని యూనివర్సిటీ కేంద్రాలలో పెద్ద ఎత్తున ఉద్యమానికి స్వీకారం చుడతామని,స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్లు వచ్చేవరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్గా మోట సుమలత శ్రీకాంత్ యాదవ్కు గడీల శ్రీకాంత్ గౌడ్ సన్మానం

**పటాన్ చెరు/నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్ చేరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ , ఇస్నాపూర్లోని తన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోట సుమలత శ్రీకాంత్ యాదవ్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి వారిని స్వగ తించారు. ఈ సందర్భంగా చైర్మన్కు సన్మానం అర్పించి, ప్రజాసేవలో శ్రేష్ఠ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.ప్రజల సేవలో నిమగ్నంగా ఉండి, నిత్యం అందుబాటులో ఉంటూ, మౌలిక సదుపాయాల అభివృద్ధితో మున్సిపాలిటీని ముందుకు తీసుకెళ్లాలని శ్రీకాంత్ గౌడ్ సూచించారు. ఇస్నాపూర్ ప్రజల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోట కృష్ణ గారు, శ్రీధర్ గారు, వి.రమేష్, చంద్రశేఖర్, టీ.శంకరయ్య, ఎం.వీరేష్, నర్సింలు గౌడ్, కె.రవి, జి.శేఖర్, ఎం.శ్రీధర్, కె.నరేష్, ఎం.చందు, వి.రాజశేఖర్ తదితరులు పాల్గొని, సంతోషం వ్యక్తం చేశారు.




# పిల్లలు చెడిపోతున్నారు అంటున్నాం

## కానీ వాళ్లను ఎలా పెంచుతున్నాం అని ఆలోచిస్తున్నామా?

**నేషనలిస్ట్ వాయిస్ (ఫిబ్రవరి 17):**

పిల్లల్ని ప్రేమగా చూడటం తప్పు కాదు.కానీ అతి ప్రేమ, అతి గారాబం వాళ్ల భవిష్యత్తుకు బలహీనత అవుతుందేమో అనిపించడంలేదా?మనమే చేయాల్సిన పనుల్నివాళ్లకు చేయనివ్వకుండా"నా బిడ్డ కష్టం పడకూడదు" అని పెంచుతున్నాం.కానీ కష్టం తెలియకపోతేజీవితం విలువ ఎలా తెలుస్తుంది?ఈరోజు చాలా ఇళ్లలో కనిపిస్తున్న దృశ్యాలు తమ సాక్సులు తాము ఉతకరుడతమ ప్లేట్ తాము కడగరు ఇంట్లో చిన్న పని చెయ్యమంటే కోపం గట్టిగా మాట్లాడితే ఎదురు సమాధానం డబ్బు ఇస్తే పొదుపు కాదు అవసరం లేని ఖర్చులు.బాధ్యత కన్నా స్వేచ్ఛ ఎక్కువ.హక్కులు ఎక్కువడ కర్తవ్యాలు తక్కువ.ఇది పిల్లల తప్పా?లేక మన పెంపకం లోపమా?సంస్కృతి అంటే కేవలం దేవాలయాలు, పూజలు కాదు.సంప్రదాయం అంటే కేవలం పండుగలు కాదు.సంప్రదాయం అంటే బాధ్యత నేర్పడం.మర్యాద అలవాటు చేయడం.కష్టం విలువ చెప్పడం.డబ్బు, సమయం, ఆరోగ్యం ప్రాముఖ్యత తెలియజేయడం.పెద్దలను గౌరవించడం.చిన్నవారిని ఆదరించడం.పని చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా చేయడం.ఇంటి పనులు చేయడం అవమానం కాదు.తమ పనులు తామే చేసుకోవడం చిన్నదనం కాదు.వంట చేయడం, ఊడ్చడం, శుభ్రం చేయడం ఇవి లింగ భేదం కాదు, జీవన నైపుణ్యాలు.ఆరోగ్యం గురించి ఆలోచించాలి.జంక్ ఫుడ్, అలసత్వం, క్రమశిక్షణ లేకపోవడం ఇవే చిన్న వయసులోనే రోగాలకు దారి తీస్తున్నాయి. శరీర బలహీనతతో పాటు మానసిక బలహీనత కూడా పెరుగుతోంది.పిల్లలకు మనం ఇవ్వాల్సింది కేవలం డబ్బు కాదు బతకడానికి కావాల్సిన బలం. బాధ్యత ఓర్పు సహనం దాతృత్వం కుటుంబ బంధాల విలువ దేశం పట్ల గౌరవం మానసిక దృఢత్వం

**ఇవే అసలు సంప్రదాయాలు.**

పిల్లల్ని కష్టపెట్టమని కాదు కష్టం అర్థమయ్యేలా పెంచండి.వాళ్లను నియంత్రించమని కాదు వాళ్లను నడిపించండి.వాళ్లను భయపెట్టమని కాదు వాళ్లలో స్వీయ నియంత్రణ పెంచండి. రేపటి సమాజం గురించి ఆలోచిస్తే ఈరోజు పెంపకం మారాలి. పిల్లలు మారాలంటే ముందుగా తల్లిదండ్రులు మారాలి. మన ఇళ్ల నుంచే మానవీయ విలువలతో కూడిన బలమైన కుటుంబాల సమాజాన్ని నిర్మిద్దాం. ఒక్కసారి మనం మనల్ని మనమే అడుగుదాం మన పిల్లలకు మనం నిజంగా ఏం నేర్పిస్తున్నాం?

# మండల కేంద్రంలో కల్తీ మద్యం తయారీ

### - మామూళ్లతో సరిపెట్టుకుంటున్న ఎక్షైజ్ అధికారులు

### - ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వైన్స్ షాప్ యజమాన్యం

**చిట్యాల, ఫిబ్రవరి 17,నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండల కేంద్రంలో వైన్ షాపుల్లో రాత్రి వేళలో మద్యం బాటిల్ లో కల్తీ చేస్తూ వైన్ షాప్ యజమాన్యం వ్యాపారం చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్కువ ధర మద్యం బాటిల్ లో తక్కువ ధర మద్యంను కల్తీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇదంతా కూడా ఎక్సైజ్ శాఖకి తెలిసే జరుగుతున్నదని చర్చ కూడా వినబడుతుంది. తనిఖీ పేరుతో మామూలు తీసుకుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మద్యం ప్రియులు మండిపడుతున్నారు. గ్రామంలో యువత మద్యానికి అలవాటు పడి కల్తీ మద్యం తాగి అనారోగ్యం పాలవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా ఎక్సేంజ్ స్కాడ్ అధికారులు తనిఖీ చేసి కల్తీ మద్యం పై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.




# కవ్వగుడలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

### నీరటి దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన నాయకులు

**శంషాబాద్. ఫిబ్రవరి17.నేషనలిస్ట్ వాయిస్.**

కవ్వగూడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్రం సాధించి రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసే రాష్ట్రాన్ని అభివృద్ధిలో పదంలో ముందుకు నడిపిన నాయకుడు అని టిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆశయ సాధన కోసం అగ్గిపిడుగులా పోరాడిన సమరయోధుడు కేసీఆర్ కు తెలంగాణ జాతి ఎప్పుడు రుణపడి ఉంటుందని నీరటి దేవేందర్ పేర్కొన్నారు. మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చూడడం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపిటీసీ రోడ్డ నాగేష్ ముదిరాజ్ , కుక్కల కృష్ణ మాజీ ఉపసర్పంచ్ నీరటి దేవేందర్, (మాజీ వార్డు సభ్యులు ) మాజీ అధ్యక్షులు కాటి మురళి, కుక్కల రాజేందర్ ,కంచ జంగయ్య, రోడ్డు రవి, ఎ.సాయి గౌడ్ , రోడ్డ రాజు, రోడ్డ మహేష్ బాబు ,యూత్ అధ్యక్షులు నవీన్ యాదవ్ , రోడ్డ క్రాంతి, రోడ్డ బంగారు రాజు . జగన్ ఆర్ .మహేందర్ , మామిళ్ల యాదయ్య యాదవ్, మామిళ్ళ కృష్ణ యాదవ్, కుక్కల వెంకటేష్ , బోద్దం రమేష్. యాదవ్ ,ఆర్ .సిద్దయ్య మెట్టు బాలరాజ్ , కొత్త కృష్ణ ,బుర్కుంట బాలరాజ్ .. నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇస్నాపూర్ మున్సిపల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

### గడీల శ్రీకాంత్ గౌడ్, చైర్మన్ సుమలత కలిసి కేక్ కట్!

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు..

### స్వరాష్ట్ర సాధకుడి చిరస్థాయిభావం

**పటాన్చెరు /నేషనలిస్ట్ వాయిస్ :**

ఇస్నాపూర్, ఫిబ్రవరి 17: తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం, ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు అందించారు పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ . కేసీఆర్ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్లోని తన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత గారితో కలిసి కేక్ కట్ చేశారు.స్వరాష్ట్ర కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్.. ప్రజల హృదయాల్లో చెరగని స్థానంస్వరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పనంగా పెట్టి 62 ఏళ్ల కలను సాకారం చేసి, ప్రజల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని గడీల శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి, మౌలిక సదుపాయాలను, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ గారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోట కృష్ణ యాదవ్ , చంద్ర శేఖర్, కంచిగారి కృష్ణ , గోవర్ధన్ రెడ్డి , శ్రీధర్ యాదవ్ గ, పెట్ హమ్మండ్ పవర్ సొల్యూషన్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ విద్యార్థుల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**శంషాబాద్. ఫిబ్రవరి 17.నేషనలిస్ట్ వాయిస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను పెద్ద షాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. కెసిఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా పెద్ద షాపూర్ అంగన్వాడీ కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా శ్రీనివాస్ నాగం గిరి మాట్లాడుతూ పది సంవత్సరాలలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు . మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తారని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. .కార్యక్రమం లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ ముదిరాజ్. వార్డు మాజీ సభ్యులు నాగం లక్ష్మణ్,, ఢిల్లీ శివ. మహేష్ గౌడ్, జిల్లా మోహన్ సాయి, సిద్దప్ప పాల్గొన్నారు.



# మొండి కుంట గ్రామపంచాయతీ లో గ్రామసభ

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీలో ఆవరణలో ఈరోజు గ్రామ సర్పంచ్, మద్రి సంధ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీలో ఉన్న నిధులు చేసిన పనుల గురించి వివరించడం జరిగింది .గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు వారి శాఖల ద్వారా గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు శాఖపరంగా వారికి ఉన్న సమస్యలను తెలియజేయడం జరిగింది . గ్రామ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న డ్రైనేజ్ ,వీధి దీపాలు క్రొత్తగా ఇల్లు నిర్మించుకున్న గృహాలను గ్రామపంచాయతీలో నమోదు చేయుట మరియు బీజీ కొత్తూరులో రహదారి వెంబడి ఉన్న ఇల్లల్లోకి దుమ్ము దూళి రాకుండా నీరు కొట్టించాలని తెలియజేయడం జరిగింది. ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మద్రి సంధ్య గారు మాట్లాడుతూ ఈ గ్రామ సభలో అధికారులు గ్రామస్తులు తెలియజేసిన సమస్యలపై పరిష్కారం చూడడం కోసం ప్రత్యేక శ్రద్ద పెడుతున్నామని ప్రభుత్వం నుండి నిధులు రాగానే అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు గ్రామపంచాయతీకి సహకరిస్తున్న అన్ని శాఖల అధికారులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీవో సీతారామయ్య ,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,ఉప సర్పంచ్ చల్లమల్ల శివకుమార్, వార్డు సభ్యులు తోట చైతన్య, రామిడి శంబారెడ్డి ,మూతి రమణి, రామగిరి చంద్రకళ , కొల్లు మంగమ్మ, ఆకిటి సిద్ధార్థ రెడ్డి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆయురారో గ్యాలతో చల్లగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.**

మణుగూరు: తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధిపథాన పయనింప జేసిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఆయురారోగ్యాలతో ఎల్లకాలం చల్లగా ఉండాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మంగళ వారం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖర రావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, జిల్లాలోని అన్ని దేవాలయాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో 5,6,9 తరగతుల్లో ప్రవేశ పరీక్ష

**కోరుట్ల,నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ సాంఘీక సంక్షేమ సొసైటీ గురు కులాల్లో 2026-27విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6వ తరగతి మరియు 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీసెట్ 2026 ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించ బడుతుందని పరీక్ష కోసం ఆన్ లైన్లో అప్లై చేసుకోవాలని హాల్ టికెట్ (https://tgcet.cgg.gov.in/)వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జగిత్యాల జిల్లా సమన్వయ అధికారి బండి బాబు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్. పల్లా.రాజేశ్వర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కను అందజేసి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన జనగాం నియోజకవర్గం శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ డాక్టర్ పల్లా,రాజేశ్వర్ రెడ్డి



# జగిత్యాల జిల్లా లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## - పాల్గొన్నా మాజి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 17:(నేషనలిస్ట్ వాయిస్).**

ఈ రోజు తెలంగాణ జాతి పిత స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా ధరూర్ క్యాంప్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి గారు.అనంతరం వాల్మీకి ఆవాసం,మత శిశు హాస్పిటల్ మరియు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ అవారి పవిత్ర శివ కేసరి బాబు కోరుగంటి రాము హరీష్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభా లత తదితరులు పాల్గొన్నారు.





# కెసిఆర్ పుట్టినరోజు తుల్జా భవానికి ప్రత్యేక పూజలు చేసిన పరమేశ్వరి నరేందర్

**శంషాబాద్. ఫిబ్రవరి 17.నేషనలిస్ట్ వాయిస్.**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహారాష్ట్రలోని తుల్జాపూర్ తుల్జా భవాని మాతకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వరి నరేందర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని కోరుతూ అమ్మవారికి పూజలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణను సాధించిన తెలంగాణ యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు తెలిపారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై జనారంజకమైన పరిపాలన అందించిన ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నా బూతు నా భవిష్యత్తు అనే విధంగా కొనసాగుతున్నాయని తెలిపారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, కె. సి. ఆర్, జన్మదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.**

ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు & పినపాక మాజీ శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు తెలంగాణ అభివృద్ధి ప్రదాత జాతిపిత తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72,వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పాలు పండ్లు బ్రెడ్ వృద్ధులకు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు,సూదిరెడ్డి గోపిరెడ్డి,నక్కనబొయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,మునుకోటి ప్రమీల,సర్పంచులు మంద్రు రామకృష్ణ,ముర్రం సమ్మయ్య,లకావత్ రామారావు,ఉపసర్పంచులు బొలినేని గణేష్,గాడిద మహేష్,మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దాల రామకృష్ణ,నాయకులు గొర్రెముచ్చు వెంకటరమణ, శివారపు డాక్టర్ బాబు,కదారి వేణు,మంగళగిరి రామకృష్ణ,మందా హుస్సేన్,మేడుదుల నవీన్,బానోత్ నగేష్,నరేష్,తదితర నాయకులు పాల్గొన్నారు...





# శంషాబాద్ మండల్ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి చేయూతనిచ్చిన టిఆర్ఎస్ నాయకులు

**శంషాబాద్. ఫిబ్రవరి 17.నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలం పెద్దతుప్ర గ్రామం లోని మరియ సదన్ వృద్ధాశ్రమం లో పెద్దతుప్ర బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యములో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం నిర్వహించారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేశారు. మండల్ పార్టీ అధ్యక్షుడు మోహన్రావు 5001 వార్డ్ సభ్యులు డి నరేష్ 5001 మొత్తం 10.002 రూపాయలు ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ చేతుల మీధుగ వృద్ధాశ్రమానికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిల్కమర్రి నరసింహ , మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు , మాజీ జెడ్పిటిసి ఘుర్కుంట సతీష్ . గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్ , ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్ గారు, వార్డ్ సభ్యులు డి.రాజు , డి నరేష్ , ఎన్. చెన్నకేశవ్ , ఎన్. అశోక్ , మాజీ ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# దత్తారం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని దత్తారం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాధగౌని సురేష్ గౌడ్. సీనియర్ నాయకులు భూపతిరావు. కర్ణయ్య, సహాదేవ్, కృష్ణయ్య, మల్లేష్, ఉమేష్, గణేష్, మార్కం రాములు, స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముడుమాల పాఠశాల ఆదర్శ పాఠశాల

## - జిల్లా విద్యాశాఖాధికారి యం గోవిందరాజు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**


మండలంలోని ముడుమాల్ లోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు , మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు,ఎఫ్ఎల్ఎస్,మాక్ టెస్ట్ 1, 2 ఫలితాలు ఏఐ ఏఎక్స్ఎల్ ల్యాబ్,సీసీటీవీ ఆర్వో వాటర్ ప్లాంట్ తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ను అభినందించి ఆదర్శ పాఠశాలగా తయారు చేయడంపై కొనియాడారు.అదేవిధంగా మధ్యాహ్నా భోజన అమలు తీరును పరిశీలించి మెను ప్రకారం మధ్యాహ్నా భోజనం అందించాలన్నారు. ఆనంతరం రికార్డు రిజిస్టర్లను డీఈఓ పరిశీలించారు.పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు పై జనార్ధనరెడ్డి, జిల్లా మద్యాహ్నా భోజన ఇంచార్జి యాదయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాద్యాయులు భారతి,రవికుమార్, శిరీష,సోఫి తదితరులు పాల్గొన్నారు.



# కారణజన్ముడు కార్యశీలుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

హుజూర్ నగర్:నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి సాధించిన తెలంగాణను సంక్షేమ అభివృద్ధి పథకాలతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 72వ జన్మదిన వేడుకలను హుజూర్నగర్ పట్టణ మరియు రూరల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అద్దరోడ్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ లు మాట్లాడుతూ తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు తెలంగాణ చైతన్య దివిటి కెసిఆర్ అని వారి 10 సంవత్సరాల ప్రజారంజక పాలన లో తెలంగాణ దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటి విద్య ఉద్యోగ అసంఘటిత మౌలిక రంగాలలో ఉన్నత స్థితికి చేరుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఖ్యాతి గడించింది అన్నారు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో వారి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నమై నాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసే పరిస్థితి లేదన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల అమలు గురించి ఊసే లేదన్నారు యాసంగి పూర్తి అవుతున్న ఇంతవరకు రైతు భరోసా కు దిక్కే లేదన్నారు అందువల్లనే ఇటీవల జరిగిన సర్పంచ్,మున్సిపాలిటీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని బెదిరింపులకు ప్రలోభాలకు పాల్పడిన బిఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడి అధికార పార్టీకి చెమటలు పట్టించారు అన్నారు రానున్న రోజుల్లో కేసీఆర్ గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ సమాజం భగవంతుని ప్రార్థిస్తుందన్నారు ఈ



కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి సర్పంచులు అద్దంకి సైదీశ్వరరావు కౌన్సిలర్స్ బెల్లంకొండ సంధ్య అమర్ వల్లెపు నాగరాజు నల్లగొండ సుజాత చంటి చిట్టి పోతుల భద్రమ రమేష్ మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి షేక్ అలీ కీత జయమ్మ దనమూర్తి గల్లా సైదులు మండల మరియు పట్టణ నాయకులు ములకపల్లి రాంబాబు సారెడ్డి భాస్కర్ రెడ్డి ఇట్టి మల్ల మధు కోల శీను సామల మట్టా రెడ్డి రెక్కల శాంబిరెడ్డి నగేష్ రాథోడ్ చంద్రమౌళి నరసింహారావు కామిశెట్టి వెంకటేశ్వర్లు శీలం నాగరాజు ఎల్లావుల కృష్ణవేణి దార్ల వీరస్వామి పరుశురామ్ సురేందర్ రెడ్డి వెంకటయ్య వెంకీ దశరథ కోటిరెడ్డి నాగేశ్వరరావు సుధీర్ రెడ్డి వెంకన్న సాయి రాము అశోక్ రవీందర్ నారాయణ పుష్ప రహిమ బేగం నాగమణి నాగరాజు గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్న మణుగూరు డి.ఏ.ఈ యూనిట్

- 37 వ హెవీ వాటర్ డే సందర్భంగా అవార్డు అందుకున్న జీఎం జీ. శ్రీనివాస్

- ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కూరపాటి, సాసా

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండల కేంద్రంలోని భారజల కర్మాగారానికి ఉత్తమ ప్రతిభ పురస్కారం లభించింది.ముంబై లో ( డిఏఈ ) డిపార్ట్మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం... 37 వ హెవీ వాటర్- డే- 2026. కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో 2026 సంవత్సరానికి గాను బారజల కర్మాగారం మణుగూరు యూనిట్ కు ఉత్తమ ప్రతిభ పురస్కారంను అందుకోవటం జరిగింది...ఈ కార్యక్రమంలో....డిఏఈ. చైర్మన్.అజిత్ కుమార్ మహంతి, డి ఏ ఈ మాజీ చైర్మన్.ఏ ఎన్. వ్యాస్.ఎమ్. ఎఫ్ డి ఏ ఈ అండ్ స్పేస్ కమీషన్ శ్రీమతి మాజేన్, బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (బిఏఆర్ సి ) డైరెక్టర్ వివేక్ భాసిన్, హెవీ వాటర్ బోర్డు సీ. ఈ సత్య కుమార్, డైరెక్టర్ వి.వి.ఎస్ ప్రసాద్,కే.వి థాలే, భారజల కర్మాగారం మణుగూరు జనరల్ మేనేజర్ జి. శ్రీనివాస్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, ఊకే.వెంకటేశ్వర్లు, డి.వి.చారి,సాసా జీ. ఎస్. విష్ణువర్ధన్ రాజు,ప్రభాస్ కుమార్, పాల్గొని ఈ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.. ఈ ఉత్తమ పురస్కారం వచ్చిన సందర్భంగా కూరపాటి శ్రీనివాసరావు ఎంప్లాయిస్ కి ఆఫీసర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్, కాంట్రాక్టర్స్,ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులకు, డిఆర్ సీ సీ,సీఐఎస్ఎఫ్ సిబ్బంది కి మరియు ఈ ప్లాంట్ కి ప్రత్యేకంగా పరోక్షంగా పనిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కీ!!శే!!గురజాల లక్ష్మి జ్ఞాపకార్థం..

- రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ. ఉచిత కుట్టు మిషన్ శిక్షణా నిరుపేద మహిళలకు చేయూత...

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయుకులు గురజాల గోపి..

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల కేంద్రంలో..నిష్ణాతురాలైన శిక్షకురాలితో మార్చి 8 న ప్రారంభమయ్యే శిక్షణా కేంద్రానికి ఆసక్తి కలిగిన మహిళలు ఆధార్ కార్డు, ఫోటోతో సహా... ఫిబ్రవరి 25 నుంచి మార్చి 5 వ తేదీ లోగా స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో సంప్రదించాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ కోరారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయుకులు, రాజ్యసభ సభ్యులు శ్రీమతి రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు గురజాల గోపి మాతృ మూర్తి కీ!!శే!!గురజాల లక్ష్మి జ్ఞాపకార్థం నిరుపేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి నేటి సమాజంలో ముందుకు సాగాలనే ఆకాంక్షతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్తానిక నిరుపేద మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల అనంతరం సర్టిఫికెట్ అందించనున్నట్లు తెలిపారు.




## ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.

ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో స్థానిక పినపాక నియోజకవర్గం మండల కేంద్రం మణుగూరు ప్రజా భవన్ నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం రాబోవు వేసవి కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తున్న ఎమ్మెల్యే పాయం మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో చేతి పంపులు ఓహెచ్ఎస్ అన్నిటిని కూడా పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి నల్ల కలెక్షన్లు ప్రతి ఇంటికి ఉన్నాయా లేవా చూసుకొని ప్రతి ఇంటికి నల్లాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగు నీటి సరఫరా విషయంలో నిధుల పరంగా ఏ అవసరాలు ఉన్నా ప్రతి మండలం నుంచి నివేదిక ద్వారా అందజేస్తే వాటికి తగిన నిధులను తప్పక మంజూరయ్యాలా ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఈ ఈ తిరుమలేష్, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీడీవోలు ఎంపిఓలు, మణుగూరు మున్సిపాలిటీ కమిషన ర్ ఏఈ అధికారులు పాల్గొన్నారు.



## చేవెళ్ల మండలం కమ్మేట గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన టిఆర్ఎస్ నాయకులు

రంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 18నేషనలిస్ట్ వాయిస్ ( సుధాకర్ గౌడ్)

చేవెళ్ల మండలం కమ్మేట గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ మాజీమంత్రి శ్రీ కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు కమ్మేట గ్రామంలో బీఆరెస్ కమ్మేట గ్రామ అధ్యక్షుడు ఏ.బాలక్రిష్ణ, సీనియర్ నాయకుడు బీ.సతీష్ గౌడ్, బీఆరెస్ యూత్ అధ్యక్షుడు బీ.విష్ణు గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, కమ్మేట శివాలయం చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది, తర్వాత చేవెళ్ల లోని ప్రభుత్వ హాస్పిటల్ లో పేద రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ.జంగయ్య,పీ.హన్మంత్ రెడ్డి,బీ.అంతయ్యగౌడ్,ఎమ్.మాధవ్ గౌడ్,బీ.అంజిరెడ్డి,సీహెచ్.వెంకటేషడీ.రాజు,ఆర్.వెంకటేష్,పీ.బుచ్చిరెడ్డి,కే.పాండురంగారెడ్డి,ఏ.దశరథ,జీ.సాయికుమార్,జీ.శ్రీకాంత్,కే.నర్సింలు,ఎం.నరెందర్ గౌడ్,ఏ.గోవర్ధన్,బీ.రాములు,ఏ.కార్తీక్,బీ.వెంకటేష్,ఏ.రామచంద్రయ్య,ఏ.శ్రీశైలం,డీ.



నవీన్,కే.పాండు,పీ.దయాకర్ రెడ్డి,బీ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత విజయేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు

- రోజురోజుకు పెరుగుతున్న వివిఐపీల తాకిడి

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 17: (నేషనలిస్ట్ వాయిస్): సుధాకర్ గౌడ్



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో మంగళవారం రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత, డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పురాతన శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో ప్రశాంతంగా ఉందని, బ్రహ్మసూత్ర మరకత లింగం కలిగిన ఆలయాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పారు. దేశంలో రెండే బ్రహ్మసూత్రం కలిగిన మరకత లింగాలు ఉన్నాయని, ఒకటి తమిళనాడు రాష్ట్రంలో, మరొకటి తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని చందిప్పలోనే ఉందని చెప్పారు. రోజురోజుకు మరకత శివాలయానికి వివిఐపీల తాకిడి బాగా పెరుగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఉన్నారు.



## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ఎయిర్ పోర్టు కాలనీలో జరిగిన జాబ్ మేళాలో

300 మందికి ఉద్యోగ అవకాశాలు

లింగం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా

శంషాబాద్. ఫిబ్రవరి 17. నేషనలిస్ట్ వాయిస్ .

మంగళవారం శంషాబాద్ పట్టణంలోని ఎయిర్పోర్ట్ కాలనీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఎల్ ఎన్ మెగా ఎలక్ట్రికల్. ఫోక్సన్ ఐఫోన్ కంపెనీ కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళా సక్సెస్ అయ్యింది. ఫోక్సన్ ఐఫోన్ కంపెనీ కి కావాల్సిన ఉద్యోగుల కోసం ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు లింగం యాదవ్ తెలిపారు . స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం తన వంతు సహాయంగా దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంపెనీ తనకు అవసరమైన టెక్నికల్ ఉద్యోగులను ఈ మేళా ద్వారా ఎంపిక చేసి వారికి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉన్నదని తెలిపారు . దాదాపు 300 మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉన్నదని ఆయన వివరించారు . టెక్నికల్ స్కిల్ ఉన్నవారికి మరింత తర్ఫీదును ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్నదని దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . శంషాబాద్ లో జాబ్ మేళా నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఫోక్ సన్ ఐఫోన్ కంపెనీ. ఎలక్ట్రికల్ కంపెనీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళాకు వచ్చిన వివిధ సంస్థల వారితో పాటు నిరుద్యోగులకు లింగం యాదవ్ భోజన వసతి ఏర్పాటు చేశారు.



## రామన్నపేట మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 17

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. తరువాత ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, ఈడెం రాధా శ్రీనివాస్, కూనూరు సాయికుమార్, గొలుసుల సత్తి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి,జిల్లా నాయకులు బద్దుల రమేష్, మందడి సాగర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య, నాయకులు చొప్పరి నరసింహ, గంగుల రాఘవరెడ్డి, జెట్టి శివప్రసాద్, వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, బైకాని మహేష్, బొలుగుల కృష్ణ, నల్ల సైదులు, ఎండి మోసబ్, బాసాని రాజు, కొండగడప చింటూ, రాస వెంకటేశ్వర్లు, గర్దాస్ కరుణాకర్, పోలేపాక కృష్ణ, లక్ష్మయ్య, లింగస్వామి, వర్కల రమేష్, గట్టు శేఖర్, రేముడాల వెంకన్న, మెడబోయిన నరేష్, పోషబోయిన రాజు,





# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం ఫిబ్రవరి 17**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు72 వ జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులు,కార్యకర్తలు అభిమానుల హర్షద్వా నాల మధ్య కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో పోరాటం కొనసాగించి,ప్రాణాలకు సైతం లెక్కచేయక ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పోరాట యోధుడని కొనియాడారు. తెలంగాణను తీసుకొచ్చి, వ్యవసాయ విద్యుత్, ఐటీ రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, యువతకు ఉద్యోగాల కల్పనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి కొరకు,కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు,రైతుబంధు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లను అమలుపరచి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, చండూరు మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్,1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,3 వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత యాదవ రెడ్డి, 5 వ వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, మాజీ కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్, బొడ్డు సతీష్ గౌడ్, పెద్దగోని వెంకన్న గుంటి వెంకటేశం,బొమ్మరబోయిన రమేష్,జనార్ధన్ తో పాటు మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేవీలో పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**

తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం(కేవీ)లో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతుండగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయంలో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షల్లో భాగంగా మ్యాథ్స్ పరీక్ష నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు. పరిశీలనలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషా ప్రసాద్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.



# శ్రీఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**కోరుట్ల,నేషనలిస్ట్ వాయిస్**

సనాతన ధర్మ ప్రచార సమితి అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల,దాతల సహకారం తో అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 800 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.అన్నదానం మహత్తు చాటేలా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఆలయ అర్చక దంపతులు దివాకర్ శర్మ – పూర్ణిమ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ చేశారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృ దేవతల తృప్తి కోసం చేపట్టి సమాజంలో సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానాల్గో కెల్లా ఉత్తమ దానమని, సేవా భవిష్యత్తులో నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, అర్చకులు, నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ శ్రీ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంతం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం, కాలనీ వాసులు కందుకూరి అశోక్, గుంటుక సాగర్, భాను కిరణ్, అల్లే వేణు, పద్మిని నర్సయ్య, స్వచ్ఛంద సేవకులు ఎలిమిల్ల మనోజ్ కుమార్, బచ్చు శ్రీనివాస్, కోటగిరి మహేష్, గరిపెల్లి శ్రీనివాస్, ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, అడువాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , చెన్న నరహరి, తడక రాజు, చాద శ్రీనివాస్,



# స్ఫూర్తిగా నిలవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - మర్రిమడ్ల ఈఎంఆర్ఎస్ లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**

ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన**

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ యం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ,జన్మదిన సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,లగ్గాని రమేష్,కోల సత్తయ్య,మామిడి శ్రీనివాస్ రెడ్డి,యువజన అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజ్,మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,సర్పంచ్ ఎరుకల యాతిశ్వర్ గౌడ్,నాయకులు సోలిపురం రాంరెడ్డి, నరుకుడుబిందేల సైదులు, నాతి రాజు,ఎండి అహ్మద్, వార్డు సభ్యులు గడ్డం సతీష్, గట్టు విశాల్,నాతి మల్లికార్జున్,ఎండీ.యూన్స్ మచ్చగిరి,నాగరాజు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఊట్ పల్లిలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

## చేసిన కొమ్మూరి విజయ్ గౌడ్

**శంషాబాద్. ఫిబ్రవరి 17. నేషనలిస్ట్ వాయిస్ .**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు వేడుకలను శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఉట్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నికార్సైన ఉద్యమకారుడు కేసీఆర్ అని విజయ్ గౌడ్ ప్రశంసించారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోయిందని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పాలనలో అధికార దుర్వినియోగం జరుగుతున్నదని ప్రభుత్వ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. అందుకే ప్రజలు మరోసారి కెసిఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని విజయ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు .జగదీష్ గౌడ్ .మురళి గౌడ్ .అశోక్ గౌడ్ .శంకర్ టీ .హరి.నవీన్ .రమేష్ .దర్శన్ .సురేష్ .మణికంఠ .సంజీవ .మల్లేష్ .నరేష్.సంతు .శ్రీధర్ .శ్రీకాంత్ .గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# స్వంత డబ్బులతో బోర్ వెల్ వేయించిన ప్రసన్న లింగం యాదవ్

**శంషాబాద్. ఫిబ్రవరి 17.నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ సర్కిల్ కోత్వాల్ గుడ డివిజన్ పరిధిలో మంచినీటి సమస్యను తీర్చడానికి కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ తన సొంత డబ్బులతో బోరు బావి తవ్వించి మోటార్ బిగించారు. కొత్వాల్ గూడా డివిజన్ పరిధిలోని చెల్లెమ్మ హోటల్ సమీపంలో ఉన్న కాలనీలో కథ కొంతకాలంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది. స్థానికులు మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా దానిని పరిష్కరించడానికి ఆయన తన సొంత డబ్బులతో బోర్వెల్ తవ్వించారు. అందులో పుష్కలంగా నీరు రావడంతో మంగళవారం విద్యుత్ మోటార్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గత అనేక నెలలుగా ఆమె ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన లింగం యాదవ్ కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసులు ఆయనకు మిఠాయిలు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు . దాదాపు రెండున్నర లక్షల రూపాయలు సొంత నిధులను హెచ్చించి మంచినీటి సమస్యను తీర్చిన లింగం యాదవ్ వెంట ఉండి ఆయనకు అన్ని విధాల సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## మర్రిమడ్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో ఏనుగుల భగవాన్ రెడ్డి, నిమ్మపల్లి గ్రామంలో విక్కుర్తి రేణుక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. మండలానికి మొత్తం 577 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 460 ఇండ్లకు ముగ్గు పోయగా, బేస్ మెంట్ లెవెల్ లో 401 ఇండ్లు, 325 ఇండ్లు గోడల వరకు, 287 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముగ్గు పోసిన వారి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారితో మాట్లాడి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.





# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**

ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఫామ్ 6, 6 ఏ, 7, 8 పెండింగ్ లో పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయం డీఏఓ ఉమారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.







# శంకర్ పల్లి పట్టణంలో ఘనంగా మాజీ సీఎం తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ , శంకర్ పల్లి; ఫిబ్రవరి 17.**

శంకర్ పల్లి ప్రధాన చౌరస్తా లో కెసిఆర్ జన్మదినం సందర్భంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య లో తరలి వచ్చి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణం పణంగా పెట్టిన నాయకుడు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని కొనియాడారు. ఆయన అచంచల సంకల్పం, అపారమైన ధైర్యం, దూరదృష్టి నాయకత్వం, తెలంగాణ అభివృద్ధి దిశగా నడిపించిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు ఆయురారోగ్యాలు, ఆనందం మరెన్నో విజయాలు కలగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో శంకర్ పల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ రాజు నాయక్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గాండిచర్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ పి. ఉపేందర్ రెడ్డి, ప్రభూ గౌడ్, విజయ్, బుల్కాపురం కౌన్సిలర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# జగిత్యాల జీవన్ రెడ్డికి అధిష్టానం పిలుపు

## - ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి వేణుగోపాల్ ఫోన్



**జగిత్యాల, ఫిబ్రవరి 17 :నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి ఢిల్లీ రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చారు. జగిత్యాలలో జరుగుతున్న తాజా పరిణామాలపై చర్చించేందుకు జీవన్ రెడ్డిని వెంటనే ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి కే సి వేణుగోపాల్ మంగళవారం జీవన్ రెడ్డికి ఫోన్ చేయడంతో ఆయన జగిత్యాల నుండి హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అక్కనుండి జీవన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. జగిత్యాలలో బీఆర్ ఎస్ నుండి ఎమ్మెల్యే గా గెలిచినా సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు, జీవన్ రెడ్డి కి పార్టీలో, మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ల విషయంలో తీరని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే పై మండిపడుతూ వస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా బీ ఆర్ ఎస్ కార్యకర్తలకే ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్లు ఇప్పించుకున్నారని జీవన్ రెడ్డి వర్గీయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడారు. జగిత్యాల మున్సిపల్ లో 50 వార్డులుండగా జీవన్ రెడ్డి కి కేవలం 15 స్థానాలు కేటాయించి, ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి 35 సీట్లు ఇవ్వడం పట్ల జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంపై విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి 9 మంది కాంగ్రెస్ నుండి మరో 9 మంది స్వతంత్రులను కౌన్సిలర్లుగా తన అనుచరులను కష్టపడి గెలిపించుకున్న చైర్మన్ పదవి ఎమ్మెల్యే వర్గానికి ఇవ్వడంతో ఎమ్మెల్యే తో నాకు పార్టీలో ముప్పు తప్పదని, నాకు పార్టీలో 40 ఏళ్లకు పైగా పని చేస్తున్న ఎమ్మెల్యే చేరికతో నా కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇంకా ఎన్నేళ్లు భరిస్తూ ఉండాలని మరోసారి అధిష్టానంపై జీవన్ రెడ్డి రెండు రోజుల క్రితం ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అధిష్టానం తాజా పరిస్థితులపై చర్చించేందుకు ఢిల్లీకి రావాలని పిలుపురావడంతో తాడో.. పేడో తెల్చుకునేందుకు జీవన్ రెడ్డి సిద్ధమై ఢిల్లీకి వెళ్లడంతో పార్టీ వర్గాల్లో ఆసక్తిని రెకత్తిస్తోంది.

# కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి మశీచర్ల శ్రీనివాస్

**శంషాబాద్. ఫిబ్రవరి 17. నేషనలిస్ట్ వాయిస్.**

పోరాట యోధుడు కేసీఆర్ తోనే తెలంగాణ ప్రజల కల సహకారం అయిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అన్నారు. శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ 72వ జయంతి వేడుకలు సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ తో కలిసి కార్తీక్ రెడ్డి కేక్ కట్ చేశారు. కెసిఆర్ అనితర సాధ్యమైన పోరాటపట్టినతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కార్తీక్ రెడ్డి తెలిపారు. చావు నోట్లో దాక వెళ్లి వచ్చి తెలంగాణ ప్రజల కలను సహకారం చేశారని ఆయన చేసిన పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని విషయం ప్రతి ఒక్కరికి తెలుసని కాంగ్రెస్ నాయకులు మాత్రం చరిత్రను వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని మళ్ళీ కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్. కోనమోల్ల శ్రీనివాస్. చక్రధర్ రెడ్డి. దేవరపల్లి బుచ్చిరెడ్డి. కొలను ప్రదీప్ రెడ్డి. రాజేందర్. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీర్ల ఐలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో మొన్న జరిగిన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు కౌన్సిలర్ అత్యధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామన్న మాట ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఉమ్మడి పార్లమెంటు జిల్లాలలో చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెలిపించామని భీమా వ్యక్తం చేసి వారికి కానుకగా ఇచ్చారు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏదైతే మార్పు కోసం ప్రజలు సాగతించారు. ఆ మమేకం ప్రకారమే ప్రజా పాలన ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ఆదరిస్తున్నారని అందుకే ఈరోజు కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో పట్టం కట్టారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో కూడా ఇంకా పథకాలను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ముందుగా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు భువనగిరి పార్లమెంట్ సభ్యులు,చామల కిరణ్ కుమార్ రెడ్డికి,రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025-26 సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు

## - మినీ స్టేడియం సిరిసిల్లలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**


ఇందులో చొప్పదండి, మానకొండూరు, సిరిసిల్ల, వేములవాడ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన క్రీడాకారులు, బాల బాలికలు ఫుట్బాల్ , సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్ ,బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డీ , కోకో, బాక్సింగ్, కిక్ బాక్సింగ్ మరియు కరాటే మొదలగు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇందులో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. అయితే ఈ జిల్లాస్థాయి సీఎం కప్ 2025-26 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల ఆర్డిఓ సిహెచ్. వెంకటేశ్వర్లు,మరియు సిరిసిల్ల ఎమ్మార్వో మహేష్, సిరిసిల్ల ఎంఈఓ రఘుపతి మరియు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ.రాందాస్ ఎస్జీఎఫ్ సెక్రెటరీ ఏన్ శ్రీనివాస్ రెడ్డి మరియు తదితర టీజీ పెట టీఏస్ పెట వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారు. అయితే ఇట్టి జిల్లా స్థాయి పోటీలు మూడు రోజులు అనగా ఈనెల 17 18 19 తేదీ వరకు ఆయా క్రీడాంశాల వారీగా జరగనున్నాయి అని జిల్లా యువజన మరి క్రీడల శాఖ అధికారి రాందాస్ తెలియజేశారు.




# మున్సిపాలిటీలకు నీటి సరఫరాకు అంతరాయం తేదీ 20-02-2026 (శుక్రవారం), 21-02-2026 (శనివారం) మరియు 22-02-2026(ఆదివారం) వరకు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17**

అందరికీ నమస్కారం, ఇందుమూలముగా తెలియజేయునది. ఏమనగా సిరిసిల్ల లోని 120మీాణ నీటి శుద్ధి కేంద్రం లో ఆపరేషన్ & మెయింటెనెన్స్ లో భాగంగా మరమత్తుల కొరకు మూడు రోజులు అనగా తేదీ 20-02-2026 (శుక్రవారం), 21-02-2026 (శనివారం) మరియు 22-02-2026(ఆదివారం) ప్లాంట్ నిలిపివేయడం జరుగుతుంది. అందువలన సిరిసిల్ల, వేములవాడ మరియు చొప్ప దండి నియోజకవర్గంలోని అన్నిగ్రామాలకు మరియు మున్సిపాలిటీలకు నీటి సరఫరాకు అంతరాయం కలుగును. తిరిగి అనగా తేదీ 23-02-2026 (సోమవారం) రోజున తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరిస్తాము. అంతవరకు గ్రామాలలో మరియు సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి మున్సిపాలిటీలలో ప్రతామాయ ఏర్పాట్లు చేసుకోగలరని మనవి. (ఎండీ .ముజహిద్ అన్వార్ ) కార్యనిర్వాహక ఇంజనీర్ మిషన్ భగీరథ, గ్రిడ్ డివిజన్ సిరిసిల్ల.




# రైతుబంధుతో దేశానికి దారి చూపిన రైతు బాంధవుడు కెసిఆర్

## ఉమ్మడి మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**వెల్గటూర్ ఫిబ్రవరి17నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా కల్వకుంట్ల చంద్రశేఖరుడు స్వాభిమానాన్ని శ్వాసగా మార్చిన ఉద్యమ నేత తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించి భవిష్యత్తుకు బాటలు వేసిన మహానేత కేసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిన ఆత్మీయ మహా నాయకుడు కేసిఆర్,పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయంలో కేసీఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు చేపించి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు,అదేవిధంగా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి ప్రధాన చౌరస్తా బిఆర్ఎస్ పార్టీ ధ్వర్యంలో కేక్ కట్ చేసి,పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ మండల అధ్యక్షులు రామచందర్ గౌడ్, సింహాచలం జగన్, పత్తిపాక వెంకటేష్, జూపాక కుమార్, మూగల సత్యం,అగండ్ల తిరుపతి, రంగు తిరుపతి, సనిల్, మారం జలంధర్ రెడ్డి, పడిదం నారాయణ,భాస్కర్, దానపల్లి సుధాకర్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిన అభ్యర్థులను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు పట్టణ కేంద్రంలోని మంగళవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ముగించుకొని ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసిన 2,5,6,7,8,9,10,11, 12 వార్డులకు సంబంధించి బి, ఆర్.ఎస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజార్టీ ఓడిన అభ్యర్థులు,ఒకటవ వార్డు అభ్యర్థి మోతే, వెంకటేష్,పంతం కృష్ణ,నుపో రెడ్డి శ్రీనివాస్ లను మోర్తాలే రమణారెడ్డి,సునీతలను పరామర్శించారు.పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,కార్యక్రమంలో ఆలేరు పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం గౌడ్,ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,ఆలేరు మండల ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్,బి. ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# దండేపల్లిలో ఘనంగా కెసిఆర్ 72వ పుట్టినరోజు వేడుక

**దండేపల్లి పిబ్రవరి-17(నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రధాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దండేపల్లి మండల బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి రైతు బంధు, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి పథకాలతో ఆయన ట్రెండ్ శెటర్ గా నిలిచారాని కేసీఆర్ పేద ప్రజలకు చేరువయ్యారని అన్నారు. తెలంగాణ వస్తుందో రాదో అన్న మీమాంసలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలకు భరోసాగా నిలిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా క్రమశిక్షణ కలిగిన క్రియాశీలక కార్యకర్తలుగా పార్టీకి ఎల్లప్పుడు అండగా ఉంటూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని అన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ పటేల్ పిఏసీఎస్ చైర్మన్ కసనకొట్టు లింగన్న అక్కల రవీందర్ గొల్ల రాయమల్లు గొల్లపెల్లి అజేయ్ గౌడ్ అలంల్లా సంతోష్ యాదవ్ బొమ్మేనా మహేష్ అంజన్న శ్రీధర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




# సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గా - బిరుదు రాధాకృష్ణ - వైస్ చైర్మన్ గా అంతటి పుష్పలత

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-17నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ వీడింది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు.మున్సిపల్ చైర్పర్సన్ గా బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ గా అంతటి పుష్పలత ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పదిహేను మంది కౌన్సిలర్ లచే జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో సుల్తానాబాద్ ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు, పేదలు, మహిళలు యువత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని వారు స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సుల్తానాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్డు, విద్యుత్తు, డ్రైనేజీ, వంటి మౌలిక వసతుల, మెరుగుదల పై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు పట్టణ వాసులు ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..






# అంబరాన్ని తాకేలా కెసిఆర్ జన్మదిన వేడుకలు

- తొమ్మిదేళ్లు ప్రజలకు ఏ కష్టం రాకుండా పెద్ద కొడుకులా రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి కెసిఆర్!!
- రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన గొప్ప నాయకుడు కేసీఆర్
- తెలంగాణ జాతిపిత గా అభివర్ణించిన పార్టీ శ్రేణులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-17నేషనలిస్ట్ వాయిస్**

ఉద్యమ రథసారథి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ నిర్వహించిన అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా చావు నోట్లో తలపెట్టి పన్నెండు సంవత్సరాలు నిర్విరామ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని అన్నారు. రాష్ట్రాన్ని సాధించి తొమ్మిది ఏళ్లు ప్రజలకు ఏ కష్టం రాకుండా పెద్ద కొడుకుల రాష్ట్రాన్ని పాలించాడని దేశం మెచ్చే స్థాయికి తెలంగాణను తీసుకువచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన గొప్ప నాయకుడన్నారు. ప్రజల కోసం నిర్విరామం తపించి అపర భగీరథ ప్రయత్నం చేసి సఫలీకృతం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి నేడు రాష్ట్రంలో విరాజిల్లుతోందని ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు సంవత్సరాల కాలం లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తిరిగి తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా తిరిగి అధికారం చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మండల పార్టీ కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య,తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సర్పంచులు దీకొండ భూమేష్ కుమార్, ఓజ్జ సంపత్, బోయిని శ్రీనివాస్ చొప్పరి అంజయ్య, పార్టీ శ్రేణులు సుర శ్యామ్, ఉప సర్పంచ్ గుర్రం శ్రీనివాస్ గౌడ్,తిప్పారపు దయాకర్, ఎండి సాజిద్, కోడం అజయ్, సంజీవరెడ్డి, గట్టు శ్రీనివాస్, శీలం శంకర్,గుర్రం సంపత్, మొలుగూరి అంజయ్య గౌడ్,






గరిగంటి కుమార్ బాబు కంపల్లి రాజు , చొప్పరి సాయి కుమార్ చొప్పరి వంశీ లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు..

# యూనివర్సిటీ స్థాయి లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ వాగ్దేవి విద్యార్థులు

**హుజురాబాద్ 17 ఫిబ్రవరినేషనలిస్ట్ వాయిస్**

స్థానిక హుజురాబాద్ శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం శాతవాహన యూనివర్సిటీ అధికారులు విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టరు పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.ఫలితాలు సాధించిన వారిలో ఎండి షబానా ఎంపీసీఎస్ (9.28), అయిలబోయిన పూజిత బీకాం (8.64). అన్నోజు చందన ఎంపీసీఎస్ (8.88). బాణాల వైష్ణవి బీకాం ( 8.44). తంగేళ్ల వైష్ణవి బీకాం (8.44). తమ్మలి శ్వేత బీకాం (8.32). ఎడ్ల సిరి బి జెడ్ సి (8.32) పర్లపెల్లి అమృత వర్షిని బీ జెడ్ సి (8.32). మరుపాక మౌనిక ఎంపీసీఎస్ (8.16) ఉన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు కళాశాల స్థాయిలోనే కాకుండా యూనివర్సిటీ స్థాయి లో ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా గర్వకారణం అని ముమ్మందు కూడా ఇలాంటి ఫలితాలు ఎన్నెనో సాధించాలని చెప్పడం జరిగింది.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు కొలిపాక రమేష్, బోరాగాల సంపత్, మేకల నవీన్, రామరాపు భద్రయ్య, సురేష్, వెంకటేష్,శ్రీనివాస్, స్వప్న, ప్రియాంక అభినందించడం జరిగింది



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-17నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం ఐత్రాజ్ పల్లి గ్రామంలో తెలంగాణ జాతిపిత తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డెబ్బై రెండవ జన్మదిన వేడుకలను, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపు మేరకు, ఐత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, గ్రామ అధ్యక్షులు దాసరి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించి భవిష్యత్తుకు బాటలు వేసిన మహానేత కేసీఆర్ అని అన్నారు. దార్శనికతకు నిలువెత్తు రూపం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భానికి చేసిన త్యాగాలు, నిరంతరం పోరాటం,అభివృద్ధి పతంలో తీసుకెళ్లి, పేదల సంక్షేమం, రైతు బాంధవ పథకాలు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి, మిషన్ కాకతీయ వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి, రాష్ట్రాన్ని దేశంలో ప్రత్యేక స్థానంలో నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..




# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "హస్తం" హవా!!

దాదాపు 90% మున్సిపాలిటీలపై ఎగిరిన మూడు రంగుల జెండా

రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రివాకిటి శ్రీహరి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి లివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివవసేన రెడ్డి .... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గ పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలను సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా వారిని అభినందించారు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని తాను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు



# మీడియా ప్రతినిధులకు 2026-28 కొత్తగా అక్రిడేషన్ జారీ కొరకు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026-28 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్ ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలో సభ్యత్వం పొందేందుకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి, 19 లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి. ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి. పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలి. అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి, 19 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, వనపర్తి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. గడువు తర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.

# మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు

## - ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు మరియు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల స్థలాన్ని వారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ మాట్లాడుతూ..., గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు.లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు.ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...., సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రమణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.....,సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్యమంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా





తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ..., గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, ఇతర గిరిజన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ ఎంత గొప్ప నగరమో ఇప్పుడు తెలిసింది ఇక్కడ అడుగడుగున దర్శనీయ స్థలాలు ఉన్నట్టు తెలుసుకొని ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది**

**చెన్నవేణి రిషిత యాదవ్ , 3వ తరగతి విద్యార్థిని**



# జమ్మికుంటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 17,నేషనలిస్ట్ వాయిస్**


హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు నూతనంగా ఎన్నికైన జమ్మికుంట మున్సిపల్ బీ=ూ పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్ర సాధనలో చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించి తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణ జాతి పితగా పేరు సంపాదించుకున్నారు. నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో కోటి ఎకరాలకు పంట నీళ్లు అందించి, లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిధులు సమాకుర్చడంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ గారిది అని కొనియాడారు. రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీ ని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని, అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫెరోజ్, చింతల శ్రీనివాస్, కోలుగురి సురేష్, మంద రాధ,పోలు దివ్య, పోల్నేని అజయ్, మైస శిరీష, బచ్చు మాధవి శివశంకర్, పోల్నేని శిల్ప,పానగంటి రామ్మూర్తి, కోలుగురి సురంజాన్,మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, మరియు వార్డు అధ్యక్షులు నాయకులు పురేళ్ళ రాము, బిట్ల శ్రీనివాస్, బిట్ల తిరుపతి, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఒకటో వార్డు కౌన్సిలర్ పోలు దివ్యకు పదవ తరగతి విద్యార్థుల ఘన సన్మానం

**జమ్మికుంట: ఫిబ్రవరి 17,నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన పొలు దివ్యను ఆమెతోటి స్నేహితులు, పదవ తరగతి విద్యార్థులు సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువా కప్పి ఆమెను అభినందించారు. పొలు దివ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఒకటో వార్డు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, విద్యార్థులు మంచి చదువులతో ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నానని చెప్పారు.



# తొర్రూర్ మున్సిపాలిటీ లో డ్రా పద్ధతిలో ఎన్నిక

## కాంగ్రెస్ పార్టీ కి వరించిన అదృష్టం

## చైర్మన్ గా తూనం .శ్రవణ్ కుమార్

## వైస్ చైర్మన్ గా సోమ రజిని రాజశేఖర్

**తొర్రూర్ ఫిబ్రవరి 17 నేషనలిస్ట్ వాయిస్**

తొర్రూర్ మున్సిపాలిటీలో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి కౌన్సిలర్లుగా 9 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుగా ఏడుగురు గెలుపొందారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మొత్తం తొమ్మిది మంది సభ్యులుగా తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలలో రెండు పార్టీలకు సంబంధించి తొమ్మిది మంది సభ్యులు ఉండగా రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డీవో డ్రా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రెండవ వార్డ్ కౌన్సిలర్గా గెలుపొందిన తూనం శ్రవణ్ కుమార్ చైర్మన్గా,ఎన్నికైనారు. 14వ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన సోమ రజిని రాజశేఖర్ వైస్ చైర్మన్గా గెలుపొందారు. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసినారు. 16వ తారీఖు నాడు జరిగ వలిసిన ఎన్నిక వాయిదా పడటంతో 17వ తారీకు కువాయిదావేసినారు. 17వ తారీకు న ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీస్, బందోబస్తుల,నడుమతొర్రూర్,పట్టణాన్ని,వెయ్యిమంది పోలీసులతో అష్టదిగ్బంధనం చేసి ఎన్నిక ప్రశాంతంగా జరిగేటందుకు పోలీసులు కవాత్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికల సాక్షిగా జరిగేటట్లు రక్షణకల్పించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్, తొర్రూర్ డిఎస్పి క్రిష్ణ కిషోర్, తొర్రూర్ సిఐ గణేష్, ఎస్సై జి ఉపేందర్, ఇతర జిల్లాల నుండి వచ్చిన ఎస్పీలు సిఐలు ఎస్ఐలు రక్షణగా,ఎలాంటి,అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షించినారు. 16వ తారీఖున వన రంగాన్ని కల్పించే ప్రక్రియ ఉన్నందున 17వ తారీఖున ప్రశాంత ఎన్నికకు పోలీసు వారు అన్ని విధాల రక్షణ కల్పించారు. ఈ ఎన్నికను ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున, భారత రాష్ట్ర సమితి తరపున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వారి వ్యూహాలకు పదును పెట్టి వారి వారి అభ్యర్థులను గెలిపించుకు నేందుకు సర్వవిధాల కృషి చేసినారు. చివరకు డ్రాప్ పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్మన్గా వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు దీంతో తొర్రూర్ పట్టణం, ప్రశాంత, వాతావరణంలోకి వెళ్లిపోయింది. ఎన్నికల ప్రక్రియ లో ఆర్డీవో ఎంఆర్ఓ మున్సిపల్ కమిషనర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు





# వైకుంఠ ధామం వద్ద నీటి సమస్య పరిష్కారం

## గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

లింగాల వైకుంఠ ధామం వద్ద నీటి సమస్య పరిష్కారం చేసినట్లు లింగాల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ -బుడ్డయ్య మంగళవారం తెలిపారు. 12వ వార్డ్ మెంబర్ బల్లారి చంద్రకళ వైకుంఠ ధామం వద్ద నీటి సమస్య గురించి గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువెళ్లింది. ఇట్టి సమస్య గ్రామ సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో చర్చించి మోటార్ దింపడం జరిగింది.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య కృషి ఫలితంగా నీటి సమస్య పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్. గ్రామ వార్డు సభ్యులు .మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ చరిత్రత్మక కట్టాదాలపై అవగాహనాకై హైదరాబాద్ పాయణం

**దండేపల్లి పిబ్రవరి -17 నేషనలిస్ట్ వాయిస్**

దండేపల్లి మండలం ప్రాథమిక పాఠశాల గుడి రేవు విద్యార్థులను తెలంగాణ చారిత్రక కట్టడాలకు నిలయమని తెలియజేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది.హైదరాబాద్ సాంస్కృతి సాంప్రదాయాలను కట్టడాలను మత విధానాలను పండగల ప్రాశస్త్యాన్ని తెలుసుకునేందుకు చార్మినారు, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం, చిలుకూరి బాలాజీ, బిర్లా మందిర్ , నెహ్రూ జూలాజికల్ పార్క్, అమరవీరుల స్తూపం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం మరియు ట్యాంక్ బండు పై ఉన్న మహనీయుల విగ్రహాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న చరవాణి లో మాట్లాడుతూవిద్యార్థుల్లోని నిబిడీకృతమై ఉన్న సృజనాత్మక అంశాలను వెలికితీయడం కొరకు మరియు ఆయా చోట్ల ఉన్న సంస్కృతి, జీవవైవిధ్యం, భౌగోళిక మార్పులను గ్రహించాలన్న ఉద్దేశంతో విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ విహారయాత్ర పట్ల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, తల్లిదండ్రులు విహారయాత్ర పట్ల ప్రత్యేక చొరవ తీసుకున్న బుచ్చన్న , శ్యామల మేడం కి అభినందనలు తెలియజేశారు.








# నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను బాగు చేయండి

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ముగజీవులకు గ్రామాలలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని బల్మూర్ మండలం చెన్నారం గ్రామంలో 2017లో నిర్మించిన నీటి తొట్టి కంప చెట్లు మూసుకుపోవడంతో నిరుపయోగంగా మారింది. నీటి తొట్టి చుట్టు ప్రక్కల పిచ్చి మొక్కల తొలగించి వాటర్ పైప్ లైన్ ద్వారా నీటిని నింపుతే మూగజీవులు దాహం తీర్చుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా మరికొన్ని గ్రామాలలో కూడా నిరుపయోగంగా ఉన్నటువంటి నీటి తొట్లను బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# స్మశానవాటికలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సోసైటీ మాజీ చైర్మన్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17.**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం మండల కేంద్రంలోనీ స్మశాన వాటికలో సిసి రోడ్లు నిర్మాణం,పూజా కార్యక్రమాల కోసం ఫ్లాట్ ఫామ్ నిర్మాణం,సోలార్ లైట్,మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేస్తామని బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు.మంగళవారం స్మశాన వాటికలో నూతన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా అమలు చేస్తున్నామని లింగమంతుల గుడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు,అలాగే వెంకట్రాంపురం వైపు నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేయగా,ఆ పనుల్లో మిగిలిన నిధులు,ఎమ్మెల్యే,ఎంపీ నిధులతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రారంభించినట్లు వివరించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ప్రజలు వర్షాకాలంలోనూ ఇబ్బందులు లేకుండా వెళ్లాలని,పూజా కార్యక్రమాల కోసం ఫ్లాట్ ఫామ్ నిర్మాణంతో ఆచారాలు సక్రమంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని,ఎల్ఈడి లైట్ల ద్వారా రాత్రి వేళల్లో భద్రత,వెలుగు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. బయ్యారం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే,ఎంపీ నిధులతోనే అమలు అవుతోందని,ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ప్రజలు వాస్తవాలను



గ్రహించాలని వారు కోరారు.మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రరెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య, వెంకటపతి,నంబూరి మధు,కళింగ రెడ్డి, విరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, తిరుమల సుధాకర్ రెడ్డి,తగిర నిర్మల రెడ్డి,సూరం రవీందర్ రెడ్డి,కాంట్రాక్టర్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బయ్యారం నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 17.**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టిన రోజు వేడుకలు బయ్యారం మండల కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న(ఆర్ వీ)కల్పనా సునీల్ నాయక్,గంట రాము,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,నీలారపు సంపత్,జర్పుల శ్రీను,కీర్తి ఉదయ్,అంగోత్ శ్రీకాంత్,ఏనుగుల ఐలయ్య,కేస సందీప్,చందు సందీప్,యాకయ్య తదితరులు కేక్ కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు కేకు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.రామాలయంలో కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.




# మహాదేవపూర్ గ్రామంలో విద్యుత్తు సమస్యల పట్ల పల్లెబాట గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

బల్మూర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో మంగళవారం. గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు ఆధ్వర్యంలో గ్రామంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ డి ఈ శ్రీదర్ , ఏ ఈ సుధాకర్ మరియు ఇతర ఉద్యోగులు గ్రామంలో ఉన్న అన్ని ఎలక్ట్రిసిటీ సమస్యలను గమనించి, నోటు చేసుకుని, త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇమ్మడి సైదులు , మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ , డిప్యూటీ సర్పంచి, వార్డ్ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ చైర్మన్ పత్యానాయక్ ని శాలువాతో సత్కారం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ పత్యానాయక్ ని శాలువాతో సత్కరించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ వారితో పాటు కృష్ణ నాయక్ రామకృష్ణ రాజేందర్ నాయక్ డాక్టర్ చందునాయక్ మరియు తదితరులు



# వల్లభాపూర్ గ్రామంలో రైతుల అవగాహన సదస్సు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామపంచాయతీలో రైతు వేదికలో మంగళవారం రైతుల అవగాహన సదస్సు టీవీ లో ఎల్ఈడి ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు . రైతులు పండించే పంటలలో పాటించవలసిన పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ సుమతి మైపాల్ రెడ్డి. ఏఈఓ సుప్రజ. రైతులు సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు అతినారపు శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ రవీందర్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 17 నేషనలిస్ట్ వాయిస్**

అప్పాయిపల్లి గ్రామం లో మాజీ సర్పంచ్ రవీందర్ గారి మనం మన బాధ్యత ఆధ్వర్యంలో మృతుడు అతినారపు శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన 1వ వార్డు పోటీచేసిన అభ్యర్థి ఉప్పునుంతల శ్రీమతమ్మ గారి కుమారుడు ప్రసాద్ చారి గారి చేతుల మీదగా 25నిస్త్ర ల బియ్యం 5000 రూపాయలు అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా మనో ధైర్యాన్ని ఇచ్చి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో .సురేందర్ రావు డీలర్ మల్లేష్ సకాలీ నిరంజన్న్ మెంబెర్ నరేష్ నెల్లికుదురు నరేష్ యాదగిరి సలేశ్వరం వేముల రాంచందర్ యు సురేష్ రాజు నవీన్ శివాజీ సీతారాం శశిధర్ కొరుపాల మహేష్ అంగోత్ శంకర్ రమావత్ కిరణ్ ఎం రవి రాజు శేఖర్ శేఖర్ తదితరులు పలుగొనడం జరిగింది



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**దండేపల్లి ఫిబ్రవరి-17(నేషనలిస్ట్ వాయిస్)**

మండలంలోని అల్లీపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రారంభించారు. అనంతరం విగ్రహానికి మండలంలోని ప్రజాప్రతినిధు లు పూలదండలు వేసి నివాళు లుర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి మాట్లాడు తూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొద టి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయ నను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉ న్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రా జ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొం దారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలుచే యడంతో తీవ్రలోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర అవకతవకలు జరుగుతున్నాయన్నా రు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేన ని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పథంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాద ని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు బోయిడి వెంగళ్ రావు స్థానిక సర్పంచ్ లక్కకుల సృజన్, రవి గ్రామస్తులు ధార శేఖర్ అధ్యక్షుడు:యు సంతోష్ ఉప అధ్యక్షుడు:ఎల్ సురేష్ కోశాధికారి :ఎల్ గణేష్ సెక్రటరీ:ఎల్ సాయి క్యాషియర్: రాజేష్ సర్పచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







# లింగాల లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చవరస్త వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకల లో భాగంగా లింగాల మండలం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఐక్యతతో కేక్ కటింగ్ చేశారు మరియు కెసిఆర్ గారి గొప్పతనాన్ని చాటుతూ ఉపన్యాసం ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో లింగాల మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేటి తిరుపతయ్య . మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ జంబుల హనుమంత రెడ్డి. మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య. మాజీ మండల పార్టీ అధ్యక్షులు రానోజీ. మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ. ధారారం సర్పంచ్ శ్రీనివాసులు. క్యాంప్ రాయవరం సర్పంచి నరేష్.రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ . సురాపూర్ బాత్క శ్రీనివాసులు. యల్లెష్. ప్రణయ్. శ్రీనివాసులు. లింగాల ఉపసర్పంచ్ వీరస్వామి క్యాంప్ రాయవరం మాజీ సర్పంచి శేషయ్య. సైన్‌పేట్ ప్రతాప్ రెడ్డి . వల్లభాపూర్ మాజీ ఎంపిటిసి ప్రసాద్.క్యాంప్ రాయవరం టిఆర్ఎస్ నాయకులు పరమేష్. వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేతకు కృషి చేసిన ఎమ్మెల్సీ దండే విట్టల్ ను సన్మానించిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 17 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ దండే విట్టల్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ సహీన్ సుల్తానా ను కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమిష్టిగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## మునిసిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన లక్ష్మీ నరసింహ

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మునిసిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన లక్ష్మీ నరసింహ హాస్పిటల్ ఎంబిబిఎస్ డాక్టర్ కొలుగూరి సురంజన్ ఎన్నికల్లో 16వ వార్డు గెలుపొందిన సురంజన్, బిఆర్ఎస్ పార్టీ ఘనవిజంగా గెలుపొన్నారు, అభ్యర్థికి మీడియా మిత్రులు తిప్పారపు రవి, కుమారస్వామి, పసునూటి శ్రీకాంత్, కుర్రి ఐలయ్య, శాలువాతో సన్మానించారు సమక్షంలో డాక్టర్ సురేందర్ మాట్లాడారు, ప్రజలుకు సంవత్సరాల నుంచి ఉచిత వైద్యం చేసుకుంటూ ప్రజలకు అనునిత్యం ముందుంటానని తెలియపరిచారు సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువలు, సీట్ లైట్స్, ఏ ప్రాబ్లం వచ్చిన ప్రజల్లో ముందు ఉంటూ సేవ భావంతో ప్రజలు సేవలు చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని డాక్టర్ సురంజన్ అన్నారు,





## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య

**చెన్నారావుపేట. వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17.**

చే న్నారావు పేట మండల కేంద్రానికి చెందిన శ్రీ రామోజీ ఉపేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కంది శ్వేతకృష్ణ చైతన్య మృతుడుకుటుంబ సభ్యులనుపరామర్శించి నేనున్నానంటు భరోసా కల్పించివారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గౌడిశాల భవాని సురేందర్. మూడు రమేష్. మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ. ఉప్పునూతల రాజు. కేతుడిజైపాల్ రెడ్డి. లక్క కుమారస్వామి రాజిరెడ్డి. కట్టయ్య ఎడ్ల మల్లయ్య. మారెల్లి సంజీవ రమేష్. గుగులోతు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్ద అడిశర్లపల్లి ఫిబ్రవరి17 నేషనలిస్ట్ వాయిస్**

పెద్ద అడిశర్లపల్లి ఉమ్మడి మండలం లో వివిధ గ్రామాలలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఉన్న రోగులకు,వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








## హత్య కేసులో నేరస్తునికి జీవిత ఖైదు జరిమానా

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-17నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కోదాటి సంపత్ రావు తాళం వేసిన ఇంట్లో దొంగతనాలు చేస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో రెండు వేల పంతొమ్మిది సంవత్సరంలో తన ఇంటి ముందు ఉన్న తన పెద్దమ్మ అయినా కోదాటి చంద్రమ్మ ఇంట్లో ఒక్కతే ఉండడం గమనించి ఆమె మెడలో బంగారం గొలుసు చూసి గొలుసును దొంగతనం చేయాలని దుర్బుద్ధితో పీటతో చంద్రమ్మ తలపై కొట్టడంతో అక్కడే చనిపోవడంతో వెంటనే తన మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని ముద్దాయి సంపత్ రావు అక్కడినుండి పారిపోయాడు. నేరస్థునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కొడుకు కొదటి రామారావు ఫిర్యాదు చేయగా అప్పటి సుల్తానాబాద్ ఎస్సై రాజేష్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. నేర పరిశోధన పూర్తిచేసి చార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న పెద్దపెల్లి జిల్లా జడ్జి కే సునీత నేరస్తుడు నేరం చేసినట్లు రుజువు కావడంతో జీవితకాల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారు. శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేశారు. పెద్దపల్లి డిసిపి.బి, రాశీరెడ్డి, ఎసిపి, గజ్జి కృష్ణ పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సీఐ,సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ కోర్ట్ కానిస్టేబుల్ పి,శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ పి.కోటేశ్వర రావు లను రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందానికీ అభినందనలు తెలిపారు..

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి స్థానం సంపాదించిన కేసీర్

### విశాఖ ఆర్కే బీచ్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### రాష్ట్రాలకతీతంగా గర్జించిన కెసిఆర్ ప్రభంజనం

**నెక్కొండ 17 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రాల హద్దులు దాటి కెసిఆర్‌కు ఉన్న ప్రజాదరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఆర్కే బీచ్ లో జన్మదిన వేడుకల సందర్భంగా బీచ్ ప్రాంతము అంత తెలంగాణ గుండె చప్పుడు జిందాబాద్ నినాదాలతో హోరేతింది. తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నెక్కొండ మాజీ ఏంపిపి గటిక అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గటిక అజయ్ కుమార్ కేక్ కట్ చేసి కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రాజకీయ శక్తిగా మలిచిన నాయకుడని, ఆయన నాయకత్వం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తోందని అన్నారు. ఈ వేడుకల్లో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నెక్కొండ రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ, యువ నాయకులు గోపాగాని శ్రీకాంత్, తిప్పని సుభాష్ తో పాటు పెద్ద సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కెసిఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## పూసాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-17 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా నిలిపిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుర్రం కనుక భూషణం, గడ్డం అంజి గౌడ్, వేగోళం సుమన్, వేగోళం రవి గౌడ్,అభిరామ్, బాలసాని శ్రీనివాస్, వడాల వినయ్, వైద్య శివకృష్ణ, సాయి, బిఆర్ఎస్ యువ నాయకులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..






## ప్రజా పాలనలోనే అన్ని రకాల అభివృద్ధి

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో అన్నిరకాల అభివృద్ధి జరుగుతున్నదని, అందులో భాగంగానే ప్రతి గ్రామానికి గ్రామపంచాయతీకి పక్కా భవనం ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బల్మూర్ మండలం నర్సాయిపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ గ్రామ పంచాయతీ భవనం కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ పద్మ రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, బలరాం నాయక్, డిసిసి కార్యదర్శి కాషన్నయాదవ్, మాజీ సర్పంచ్‌లు సుధాకర్ గౌడ్, నర్సింగరావు, ఎల్లికంటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మషన్న, కార్యదర్శి సంపంగి రమేష్, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పంబ రాధాకృష్ణ, తుమ్మనపేట సర్పంచ్ పుట్ట సురేష్, కొండనాగుల సర్పంచ్ పద్మ,మహాదేవపూర్ సర్పంచ్ ఇమ్మడి సైదులు, యువజన ఉపాధ్యక్షులు తగురం మహేశ్, ప్రధాన కార్యదర్శి గోరటి శివ, యుగేందర్, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, ఎం సైదులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి చొరవతో బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని మురారిదొడ్డి గ్రామ బీటీ రోడ్ ప్యాచ్ వర్క్ కింద రూ.2,44,000 మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు సర్పంచ్ కుమ్మరి నర్సమ్మ పెద్ద నరసప్ప ఆధ్వర్యంలో మట్టి రోడ్డు మరమ్మతులు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, తిమ్మప్ప, వార్డు నెంబర్లు దేవప్ప ,మహదేవ్, గ్రామ ప్రజల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపు రాయవరం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని క్యాంపు రాయవరం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు గ్రామ సర్పంచ్ బొల్లు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ యాదయ్య. శ్రీడు పరమేష్ బుగ్గ స్వామి గణపతి బాలస్వామి శీను ఎర్ర యాదయ్య స్వామి రుకుమయ్య జగన్ బాల్రాజ్ అర్జున్ బురాన్ గోపి సుగ్రీవ్ శ్యామ్ పర్వతాలు పెద్ద నారాయణ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656